


# అవధానుల సుధాకరరావు



సన్నగా, పొడవుగా గడకర్రలా వుండే ఆకారానికి ఖాకీదుస్తులు తొడిగి, నెత్తిన ఎర్రటోపి తగిలించితే వెరసి గవర్రాజు అనే వ్యక్తి తయారవుతాడు. అతను చదువులో చురుకైనవాడు కాదు. కింద, మీద పడి ఎలాగో మెట్రిక్ పూర్తి చేశాడు. ఇంకా పై చదువుల పట్ల ఆసక్తి ఉత్సాహం లేవతనికి. ఇంతటితో ఆపేసి, ఏదో ఒక బ్రతుకు తెరువు చూసుకోవాలని నిశ్చయించుకున్నాడు.

ఆ ప్రయత్నంలో అతను 'కానిస్టేబుల్' ఉద్యోగానికి సెలక్టయాడు. వెనకాముందు ఆలోచించకుండా చేరిపోయాడు. సంపాదనా పరుడయ్యాడు కాబట్టే - పెళ్ళి చేసుకునే అర్హత లభించింది గవర్రాజుకి. పెళ్ళి చూపులకి వెళ్ళిరావడం మొదలయింది. ఆఖరికి, శివలక్ష్మితో అతని జీవితం ముడిపడింది. ఆమె అందంగా వుంటుందా...? గవర్రాజు దృష్టిలో మాత్రం — ఆమెది 'ఏవరేజ్, అనదగిన అందం. సగం ఇష్టంతో ఆమె మెడలో మూడుముళ్ళు బిగించేడు. గవర్రాజుకి ఆత్మవిశ్వాసం ఎక్కువ. తనని తాను గొప్పగా ఊహించుకుంటాడు. తనలాంటి అందగాడికి భార్యకావడం — శివలక్ష్మి పూర్వజన్మలో చేసుకున్న పుణ్యఫలం — అని మనసులో అభిప్రాయపడుతుంటాడు. కాని ప్రజల దృష్టిలో గవర్రాజే అదృష్టవంతుడు. అతని స్థాయికి శివలక్ష్మి లాంటి చక్కని పిల్ల దొరకడం గొప్ప విషయమే అని చెప్పుకుంటారు. అందచందాలు, ఇష్టాయిష్టాల మాటెలాగున్నా పెళ్ళయ్యాక స్త్రీ, పురుషులు దూరంగా ఉండలేరు. పరస్పరాకర్షణ వారిని ఏకం చేస్తుంది. గవర్రాజు కూడా ఆ పరిధినుండి తప్పించుకోలేక పోయాడు. వయసు ప్రలోభానికి దాసోహం అన్నాడు. తీయని దాంపత్య జీవితపు రుచులు కనుగొన్నాడు. తొందరపెట్టే యవ్వనపు కోరికలు — శివలక్ష్మి స్త్రీత్వాన్ని ఆశ్రయించాయి.. ఫలితంగా ఆమెకి మాతృత్వం..ఒకరి తరువాత ఒకరు. ముగ్గురు పిల్లలకి తండ్రయ్యాడు గవర్రాజు.

సాధారణంగా నూటికి తొంభయి కాపురాలు — పెళ్ళయిన కొత్తరోజుల్లో సజావుగా మజాగా సాగిపోతూ వుంటాయి. అన్నీ ఈస్ట్‌మన్‌కలర్ దృశ్యాలే. కొంతకాలం గడిచేక, అంటే పిల్లలు పుట్టుకొచ్చాక పేచీలు, పెడముఖాలు.. ఒకరిలో ఒకరు లోపాలు వెదకటం తప్పులు పట్టటం... ఇంద్రధనుస్సు కరిగిపోయినట్లు కలర్‌ఫుల్ దృశ్యాలుండవు.. కలలే మిగుల్తాయి.

గవర్రాజు విషయంలో కూడా ఇలాగే జరిగింది.

రోజులు మారిపోయి, ధరలు ఆకాశాన్ని అందుకోవడంతో — జీతం సరిపోవడంలేదు. మిగిలిపోయిన ఖర్చులెన్నో... తీరని అవసరాలు అనేకం.. పిల్లల చదువులకి ఎంతో డబ్బు ఖర్చవుతున్నది. చిన్న తరగతులే అయినా నెలనెలా ఫీజులు, పుస్తకాలు,యూనిఫారాలు.. ఈ ఇంగ్లీషు చదువులొచ్చి తల్లిదండ్రుల ప్రాణాలు తీస్తున్నాయి.. విసుగ్గా అనుకున్నాడు గవర్రాజు.

ఆ పరిస్థితుల్లో అతను 'పై సంపాదన'కి అలవాటు పడ్డాడు. ఆదర్శాలు ఆశయాలు అంటూ మడికట్టుకుని వుంటే జీవితం అదుపు తప్పిపోతుంది. చేయి జారిపోతుంది. మారుతున్న కాలంతోపాటు కాలు కదపక తప్పదు ఎవరైనా.

ఇదివరలో ఏ మాత్రం వీలు దొరికినా ఇంటికొచ్చి వాలేవాడు గవర్రాజు. డ్యూటీ చేస్తున్న మనసు శివలక్ష్మి చుట్టూ ప్రదక్షిణం చేసేది. ఇంట్లో వున్నంతసేపు పెళ్ళాం కొంగట్టుకు తిరిగేవాడు.

ప్రస్తుతం అతనికి ఇల్లంటే చిరాకు. భార్యతో కాలక్షేపం చేయడమంటే విసుగు. పనివుండనీ, లేకపోనీ.. ఆ స్టేషనులోనే ఎక్కువ సమయం గడుపుతున్నాడు. ఏదో వేళకి ఇంటికి వెళ్ళి మొక్కుబడి తీర్చుకుంటున్నాడు గవ గవర్రాజు.

సాధారణంగా గవర్రాజు కెప్పుడూ 'స్టేషన్' డ్యూటీయే వుంటుంది. చాలా అరుదుగా రాత్రిళ్ళు 'బీట్' మీద తిరుగుతూవుంటాడు.

కాని, ఆరోజు అందుకు విరుద్ధంగా జరిగింది.

ఉదయంనుండి సాయంకాలం దాకా గవర్రాజుకి 'పెద్దరోడ్డు' మీద డ్యూటీవేసారు. కారణం.. ఆ రోజు మంత్రిగారు ఆ ఊరి మీదగా ప్రయాణిస్తున్నారట. ఆయనకి సెల్యూట్ కొట్టి, సగౌరవంగా సాగనంపడానికి — సీనియర్ అయిన గవర్రాజుని నియమించేరు.

గవర్రాజు ప్రత్యేకంగా తయారై లాఠీ ఊపుకుంటూ అక్కడకు చేరుకున్నాడు. ఆ తరువాత కాసేపట్నుంచి అతని అవస్థలు మొదలైనాయి.

ఎండ తీవ్రంగా కాస్తోంది. నెత్తి మాడిపోతోంది. అందులో అతనిది మరీ పల్చటి తల. ఆ వేడిమికి మాడు అదిరిపోతోంది. దాహంతో నాలుక పిడుచ కట్టుకుపోతుంటే, మరో ప్రక్క ఎండలో నిలబడడంవల్ల, తలనొప్పి మొదలైంది. అప్పుడప్పుడు ఏవేవో వాహనాలు అటు,ఇటు తిరుగుతున్నాయి. కాని,అసలైంది, అంటే మంత్రిగారి కారుమటుకు జాడలేదు. ఆ కారు వెళ్ళిపోతే తన డ్యూటీ ముగిసినట్టే. తనూ ఇంటి కెళ్ళిపోవచ్చు.

ఆయనగారు ఎప్పుడు బయల్దేరుతారో ఆ వివరాలేవీ తమకి తెలియచేయలేదు. "ఫలానారోజు" అని మాత్రం చెప్పారు. నిలబడి, నిలబడి తన కాళ్ళు పీకుతున్నాయి. చెమటలు ధారలు కడుతున్నాయి. ఒంట్లో శక్తి నశిస్తోంది. గవర్రాజుకి చిరాకేసింది. విసుగుపుట్టింది. అసహనం కలిగింది. మొదటిసారిగా తన వృత్తిమీద అయిష్టం, అసహ్యం కలిగాయి. ఛీ.. వెధవుద్యోగం! అనుకున్నాడు. వేళాపాళా ఉండదు. తిండితిప్పలు దొరకవు. ఉత్సవ విగ్రహంలా నిలబడి వుండాలి. ఇంతచేసినా ప్రజలు ఈసడించుకుంటూనే వుంటారు. పోలీసోడంటే పక్కలోబల్లెం.. అనే భావంతో తమని దూరంగా వుంచుతారు. అటు అధికారులు తమని నిరాదరిస్తారు. ఏ మాత్రం కోపమొచ్చినా బండబూతులు తిడతారు. తమని పనిమనుషుల్లా ఉపయోగించుకునే వాళ్ళు కూడా వున్నారు. ఇంట్లో వారి పెళ్ళాల విడిచిన బట్టలు వుతికించడం, మార్కెట్టుకి వెళ్ళి కూరగాయలు (ఉచితంగా) తేవడం.. వగైరా డ్యూటీలన్నీ పోలీసు కానిస్టేబుల్ చేయవలసిందే.

స్కూటర్‌మీద ఓ పడుచుజంట కేరింతలు కొడుతూ ఉత్సాహంగా సాగిపోయారు. గవర్రాజుకి టా..టా.. చెప్పుకుంటూ.. నవ్వుతూ,తుళ్ళుతూ..సంతోషంగా సరదాగా... ఎలా వున్నారు? ఏ సమస్యలూ లేవా వారికి...? కొత్తగా

---

• ఇది నా ఊహ కాదు. కల్పన అంతకంటే కాదు.

ఓ వాస్తవ సంఘటనకి స్వల్పమైన మార్పులతో కథారూపమివ్వటం జరిగింది. బ్రతుకు సమరంలో మనిషిని ముందుకు నడిపించే శక్తులు రెండు — ఆశ... అవసరం....

చిన్నవో పెద్దవో సమస్యలనేవి ప్రతిమనిషికీ వుంటాయి. అవి ఎదురయినప్పుడు వివేకంతో వాటిని పరిష్కరించుకుంటాడు.

తెలివి ఏ ఒక్కడి సొత్తుకాదు.

లౌక్యం ఏ ఒక్క మనిషి సొంతమూ కాదు.

గుడిని మింగేవాడు ఒకడైతే — గుడిని, గుళ్ళో లింగాన్ని మింగటానికి మరొకడుంటాడు. ఒకడు 'ఎత్తు' వేస్తే — మరొకడు 'పైఎత్తు' వేస్తాడు. ఇది కథకాదు. వాస్తవం!

—అవధానుల సుధాకరరావు

పెళ్ళయిందో లేక ప్రేమించుకున్నవారో మం...

గవర్రాజు మనసులో శివలక్ష్మి మెదిలింది.

స్కూటర్‌మీద వెళ్ళిన అమ్మాయితో — శివలక్ష్మిని పోల్చి చూసేడు. ఛీ..ఛీ..! ఆ అమ్మాయి మెరుపు తీగె కాదూ! సుకుమారంగా నాజూగ్గా.. దంతపుబొమ్మలా వుంది. తన భార్య మరే బిర్రు ముఖం. ఓ ఆకర్షణా...పాడా!

అవును. గవర్రాజు అందర్లాంటి మగవాడే. కోతిలా వున్నా పరాయి ఆడవాళ్ళంతా అతనికంటికి పెళ్ళాంకంటే అందంగా, గొప్పగా కన్పిస్తారు. ఇంటి ఆడదంటే ఏ మగాడికైనా చిన్నచూపు చులకన. ఎందుకని? ఎప్పుడు ఏ వేళకి వెళ్ళినా తన కోసం సిద్ధంగా వుంటుందని... చెప్పినట్లు వింటుందని, అణిగి, మణిగి వుంటుందని అలుసు! చేతిలో వున్న వజ్రాన్ని విసిరికొట్టి, మసిబొగ్గుని అందుకోవాలని ఆరాటం..

గవర్రాజుకి తలపోటుగా వుంది. అలవాటు ప్రకారం ఉదయం లేవగానే కాఫీ త్రాగనందుకేమో.. ఆ కారణంగానే శివలక్ష్మి మీద చేయి చేసుకోవలసి వచ్చింది. క్రితం రాత్రి మొత్తం నిద్ర లేకుండా జాగారం చేయడమైంది. ఒకటే ఉక్కపోత. దోమల సంగీతం. కంటిమీద కునుకు లేకుండా తెల్లవారింది. ఒక ఫ్యాన్ కొనుక్కోవాలని ఎన్నాళ్ళబట్టో అనుకుంటున్నాడు. కాని కుదిరి చావడంలేదు. జీతంలో డబ్బు మిగలడం అటుంచి అంతకుమించిన ఖర్చులొచ్చి పడుతున్నాయి. తను నిద్ర లేచి, ముఖం కడుక్కున్నాడు. భార్యనుద్దేశించి — "కాఫీ" అని కేకేసాడు. శివలక్ష్మి ఖాళీ చేతులతో విసురుగా బయటికొచ్చింది.

"ఇదేమన్నా హోటలనుకున్నారా? దర్జాగా కూచుని ఆర్డరివ్వగానే క్షణాలమీద తయారుచేసి మీ ముందు పెట్టడానికి...?? " సాధింపుగా అంది.

"ఏమిటే నీ ఏడుపు?"

"బాకీ తీర్చలేదని — పాలు పొయ్యనని చెప్పి వెళ్ళిపోయాడు పాలవాడు..."

"సర్లే! ఇవ్వాల్టికి ఆ డికాషనేదో కాచి, నా ముఖాన తగలెయ్యి.." రాజీకొస్తూ అన్నాడు గవర్రాజు.

"కాఫీపొడి నిండుకుంది"

"అన్నిటికి ఏమిటే.. నీ వెధవ సమాధానాలు..?"

"నన్నంటారెందుకు..? మీరు తెచ్చి పడేస్తే, బోర్నవిటా అయినా కలిపిస్తాను.."

అలా మాటా మాటా పెరిగింది. మగాడిగా పెళ్ళాంముందు ఓటమి నెదుర్కోవలసి వస్తుందని భయంతో చెంపదెబ్బ కొట్టి ఆమె నోరు మూయించేడు. అలా జరగడం అది మొదటిసారి కాదు. మనసు చికాకుగా వున్న సందర్భాలలో అలా ప్రవర్తించి ఆ తరువాత ఒంటరిగా పశ్చాత్తాపడతాడు. పెళ్ళాన్ని ప్రేమగా, అపురూపంగా చూసుకోవాలని ఏ మొగుడికుండదు? కాని పరిస్థితుల వత్తిడిలో ఆ ప్రేమ నలిగి పల్చబడుతుంది.

రోడ్డు చివరిదాకా దృష్టి సారించి చూశాడు గవర్రాజు. ఊహూ.. మంత్రిగారు వస్తున్న సూచనలేవీ కనబడలేదు



అసలు రావడం మానేసినా తనకేం నష్టం లేదు... బాధలేదు. కాని, చంద్రయ్య వస్తే బావుణ్ణు..! అతను రోడ్డు ప్రక్కన గల గుడిసె హోటల్—కమ్—కిళ్ళీబడ్డీ యజమాని. ప్రతిరోజు సూర్యోదయంతోపాటే అతని వ్యాపారం మొదలవుతుంది. మరీరోజు ఏమైందో, ఇంత పొద్దుపోయినా హోటల్ తెరవలేదెందుకో! గవరాజు అటొక కన్నేసి వుంచాడు. చంద్రయ్య చూసి, చూసి ఈ రోజునే హోటల్ మూసివెయ్యాలా? తనకి వాడి దగ్గర ఖాతా వుంది. అందులో రాసేసి, ఈ పాటికి టీలు త్రాగుతూ సిగరెట్టు ఊది పారేస్తూ దాహం వేసినప్పుడల్లా సోడాలు త్రాగుతూ చక్కగా కాలక్షేపం చేసేవాడు కదా!

కొంతసేపటికి పని కుర్రాడ్ని వెంటబెట్టుకొచ్చి, చంద్రయ్య హోటల్ తెరవడంతో గవరాజుకి ప్రాణం లేచొచ్చింది. వారంరోజుల నిరవధిక కర్ఫ్యూని సడలించారని తెలిసిన పాతబస్తీ పౌరుడిలా ఉత్సాహపడ్డాడు. ఫరవాలేదు. ఈ రోజు తన అదృష్టం బాగానే వుంది. ఇక ఇలా నిలబడే అవస్థ తప్పింది. అక్కడే కుర్చీలో కూర్చుని, పేపరు చదువుకోవచ్చు.. అనుకుంటూ అటుకేసి అడుగులేసాడు. గవరాజుని చూసి ముఖం చిట్లించుకున్నాడు చంద్రయ్య. బోణీ బేరం దాపురించింది. ఏమైనాసరే.. నిర్మొహమాటంగా వుండాలని గట్టిగా అనుకున్నాడు లోలోపల.

"ఏం చంద్రయ్యా! ఊళ్ళో లేవా..?" పలకరింపుగా అడిగేడు గవరాజు.

"అవునండీ! సరుకులకి టౌనుకెళ్ళి ఇప్పుడే వస్తున్నాను.." చెప్పాడు.

"అలాగా! సరే. స్ట్రాంగు టీ ఒకటి పట్రా..!" దర్జాగా ఆర్డరిచ్చేడు.

"డబుల్ స్ట్రాంగయినా రడీ? డబ్బులుండాయా..?"

"కొత్తగా మాట్లాడుతున్నా వేమిటోయ్! మన ఖాతా వుందిగా రాసుకో. జీతాలు రాగానే ఇచ్చేద్దాం.."

"కుదర్దు బాబు! ఇంతకు ముందు రాసుకున్న వాటికే దిక్కులేదు. ఎన్ని జీతాలో వచ్చి పోయినయి. కానీ, ఆ బాకీ అలాగే వుంది..." ఖచ్చితంగా చెప్పాడు చంద్రయ్య. అందరి ఎదుట అతనలా మాట్లాడేసరికి గవరాజుకి అవమానంగా అన్పించింది. కొత్తగా వచ్చిన ఆ ఎస్.ఐ గారిని చూసుకుని వీడే కాదు— వ్యాపారస్తులంతా ఇలాగే నిర్భయంగా మాట్లాడుతున్నారు. ఆయన ఒక్కపైగా తీసుకోడు — మరొకరికి ఇవ్వవద్దు.. అంటాడు. గడ్డివాము దగ్గర కుక్కలాంటి వాడు. ఆ కుక్క అంతే — గడ్డి తను తినదు.. తినటానికి వచ్చిన పశువులని అనుమతించదు.

"నా బాకీ ఎంతుందేమిటి.."

"ఇరవై రూయపాయలు!"

"అంతేకదా! ఫస్టుకి మొత్తం తీసుకో ఇప్పుడు సిగరెట్లు టీ ఇవ్వు.."

" చూడండి బాబూ! మీకు గవర్నమెంటు ఉద్యోగం ఉంది. ఏది ఎలాగున్నా నెల గడిచే సరికి, జీతపు రాళ్ళు చేతిలోకొచ్చి పడతాయి. కాని మాబోటి చిన్న వ్యాపారులకి నిలకడ ఆదాయం వుండదు. ముందుగా పెట్టుబడి పెట్టాలి. ఆ తరువాత వచ్చేది లాభమో—నష్టమో ఆ దేవుడికే తెలుస్తుంది..." హరికథలాగా చెప్పకొచ్చేడు.


"ఇంతకీ ఏమిటంటావు...??" కోపంగా అన్నాడు గవరాజు.

"ఆ బాకీ చెల్లు చేశాకే.. మళ్ళీ కొత్త ఖాతా..."

తన పరువంతా వూరి చెరువులో కలిసిపోయినంత బాధ కలిగింది గవరాజుకి. వెంటనే ఇరవై రూపాయలు తీసి, వాడి ముఖాన విసిరి కొట్టాలనిపించింది. కాని జేబులో చిల్లిగవ్వలేదు. నెలాఖరు రోజులు. ఇక ఆ పరిస్థితుల్లో అక్కడ వుండటానికి ముఖం చెల్లక, మంచి నీళ్ళయినా తాగకుండా, కాళ్ళీడ్చుకుంటూ తిరిగి రోడ్డు మీది కొచ్చాడు. మనసు గజిబిజిగా వుంది. ఏం చేయాలో తోచకుండా వుంది.

వరదలో కొట్టుకుపోతున్న మనిషికి ఓ ఆధారం దొరికినట్లు — అతనికి సుశీల కనిపించింది. ఆమెకి ఇరవై రెండేళ్ళు వుంటాయి. మగాణ్ణి ఆకట్టుకోగలిగే అందం, శరీర సౌష్టవం వున్నాయి. ఈ మధ్యనే ఆమె భర్త చనిపోయాడు. బలవంతంగా వ్యభిచారంలోకి దింపబడింది. తనని, ఏడేళ్ళ వయసున్న కొడుకుని పోషించుకోడానికి 'ఆ వృత్తినే' కొనసాగించింది సుశీల. ఆమె దగ్గర సుఖం పొందాలంటే — డబ్బు చెల్లించాలి. తన శరీరానికి వెల నిర్ణయించి 'వెలయాలు'గా మారిందామె. మగవాడి కామం — ఆమెకి బతుకు తెరువయింది.

"ఏమే! ఎక్కడ్నుంచి..?" గవరాజు ఆమెని ఆపి ప్రశ్నించేడు.






చివరి సీన్!

డైరెక్టర్: ఈ పదంతస్తుల మేడమీద నుండి మీరు దూకే సీను పిక్చరైజ్ చేస్తున్నాం! నాచురల్‌గా ఉంటుంది... మీరు దూకెయ్యండి!

హీరో: నేను చనిపోతే... (కంగారుగా అన్నాడు)

డైరెక్టర్: ఫర్వాలేదు! మా సినిమాకు ఇదే చివరి సీన్!

—గురు

"ఏం పోలీసోడివయ్యా నువ్వు? నాలాటి ఆడది ఏ పనిమీద వెళ్తుందో, ఆ మాత్రం తెలియదా..?" కొంటెగా జవాబిచ్చింది సుశీల. ఇక ఆమె ఏమీ చెప్పకుండానే అర్థమయింది గవరాజుకి. చెదరిన జుట్టు బుగ్గలమీద గాట్లు.. హుక్స్ తొలగిన జాకెట్టు ఆమె తొడుక్కున్న జాకెట్ తెలుపురంగులో పల్చగా వుంది. బలిష్టంగా, పటిష్టంగా వున్న ఆమె రొమ్ముల బిగువులు కవ్వించేలా, పిచ్చెక్కించేలా కన్పిస్తున్నాయి. గవరాజు స్థానంలో ఇంకెవరున్నా ఆమెని సొంతం చేసుకుని వుండేవారు. కాని, గవరాజుకి అలా ఇష్టం వుండదు. తనకి పెళ్ళయింది. పెళ్ళాముంది. అలాంటప్పుడు తను మరో ఆడదానితో సంబంధం పెట్టుకోవడం ఆమెని మోసగించినట్లే. ద్రోహం చేసినట్లే. అయినా, ఆ అవసరమేముంది! సుశీల కూడా తన పెళ్ళాం లాంటి ఆడదే. ఆమెలో లేనిది — ఈమె దగ్గర ఏముంది..? ఏ ప్రత్యేకత చూసి తను పరాయి స్త్రీ కోసం ఆశపడాలి...? గవరాజు నీతికి తలొగ్గి, సుశీలని ముట్టుకోకుండా వుండిపోయాడు కాని మిగిలిన ఉద్యోగులంతా ఆ అవకాశం ఉపయోగించుకున్నారు.

..అది సరే! ఈ నెల నా 'మాములు' ఇచ్చావటే..?"

"ఇప్పుడు కనిపించగానే ఆ విషయం గుర్తొచ్చిందా..? అయినా నేనేదో బాకీ వున్నట్లు ఆ దబాయింపేమిటి...? ఎందుకివ్వాలసలు..." నిలదీసి ప్రశ్నించింది సుశీల.

"ఏమిటే.. లా పాయింట్లు లేవదీస్తున్నావు? మర్యాదగా ఒక ఇరవై ఇచ్చి వెళ్ళు.."


సుశీల గతుక్కుమంది. తనకి డబ్బు చాలా అవసరంగా వుంది. ఒళ్ళమ్ముకుని తను ఆర్జించుకున్నదాంట్లో వీళ్ళందరికీ భోగాలు పంచితే తనకి మిగిలేదేమిటి..? వ్రతం చెడినా — ఫలితం దక్కకుండ పోతుంది.

"నా మాట నమ్ము గవరాజు! ఇప్పుడు అంత డబ్బు ఎక్కడ్నుంచి తేను..?"

"ఒసేయ్.. ఆడవాళ్ళు డబ్బులు దాచుకునే చోటు ఎక్కడో నాకు తెలీదనుకున్నావా.." నీవు తొడుక్కున్న

# ఊరూ-పేరూ

## కౌలాస్



కౌలాస్యుడు అనే రాజు ఈ ప్రాంతాన్ని పరిపాలించాడు. ఆయన ఇక్కడ 24 శరగణాల పెద్ద కోటను నిర్మించాడు. కోటలో ఒక బురుజు మీద 14 అడుగుల పొడవున్న పెద్ద ఫిరంగి వుంది. ఆ రాజు పేరున ఈ వూరికి 'కౌలాస్' అని నామకరణం చేశారు. ఈ కోట యాత్రికులు దర్శించదగినది.

ఈ వూరు నిజామాబాద్ జిల్లా మద్నూరు తాలూకాలోని బిచికుంద గ్రామానికి దగ్గర్లో వున్నది.

—కర్పూరం రాజేందర్ (ఏలూరు)

## వెంసూరు

ఒకప్పుడు ఇక్కడి గుట్టమీద, భూమిలోను ఇనుపరాయి ఎక్కువగా దొరికేది. దీంతో ఏర్పడిన ద్రావణాన్ని అచ్చులుగా పోసి నాగలికర్రులు, గునపాలు, గొడ్డళ్లు మొదలైనవి చేసి అమ్ముతూ అక్కడి ప్రజలు జీవిస్తుండేవారు. అందువల్ల ఆ ఊరికి మొదట 'ఇనుమూరు'గా పేరుపెట్టారు. కాల్రకమేణా అది 'వెంసూరు' గా మారింది.

ఇది ఖమ్మం జిల్లా సత్తుపల్లి తాలూకాలో వుంది.

—చెంగల కృష్ణమూర్తి (లింగన్నపాలెం)

## దేవీ పురం

పూర్వం ఈ ప్రాంతాన్ని 'దొంగలమర్రి' అని వ్యవహరించేవారు. ఈ రహదారి వెంట వెళ్ళే ప్రయాణీకులను ఇక్కడి మర్రిచెట్టు దగ్గర అడ్డగించి దోచుకునేవారట. ఆ తర్వాత ఇక్కడికి కిలోమీటరు దూరంలో వున్న కొండపై రాజరాజేశ్వరీ దేవి విగ్రహ ప్రతిష్ఠ చేసి ఆలయాన్ని నిర్మించి ఈ వూరికి 'దేవీ పు రం' అని నామకరణం చేశారు.

ఇది విశాఖపట్నం జిల్లా సబ్బవరం తాలూకాలో వుంది.

—డి.వెంకటరెడ్డి (అనకాపల్లి)

## గోవాడ

పూర్వం ఇక్కడ ఎక్కువగా గోవులను పెంచేవారు. అందువల్ల దీన్ని 'గోవులవాడ' అని పిలిచేవారు. కాల్రకమంలో ఈ గ్రామం 'గోవాడ' అయింది.

ఇది గుంటూరు జిల్లా తెనాలి తాలూకాలో వుంది.

—వై.శ్రీనివాసరావు (ఒంగోలు)

## పాయసం రంగారెడ్డిపల్లె

పూర్వం దీనిని నారాయణపురం అని పిలిచేవారట.

ఒకసారి బ్రిటిష్‌వారి కాలంలో కలెక్టర్ ఈ గ్రామానికి వచ్చాడట. ఈ గ్రామ పెద్దరైతు రంగారెడ్డి ఆయనకు విందులో పాయసం పెట్టాడట. కలెక్టరు విందారగించి సంతోషంతో ఇప్పటినుంచి ఈ వూరు 'పాయసం రంగారెడ్డిపల్లె' అన్నాడట. అప్పటినుంచి అదే పేరుతో పిలుస్తున్నారు.

ఇది కర్నూలు జిల్లాలో వుంది.

—జి.గోపాల్ (పి.ఆర్.పల్లి)

---

జాకెట్టు పొంగుల్నే కాదు — నీవు దాచుకున్న డబ్బుల్ని కూడా చూపెడుతోంది. మర్యాదగా తీసివ్వు...'' గద్దించేడు. సుశీల అయిష్టంగా ఇరవై రూపాయల కాగితం బయటకు తీసింది. దాన్ని అందుకోడానికి ముందుకు చాచిన చేతిని — చటుక్కున వెనక్కు తీసుకున్నాడు గవ రాజు. సుశీలమీద కొద్దిగా సానుభూతి కలిగింది. పాపం..ఏ అన్నామకుడికో శరీరం అప్పగించి వాడి చేతిలో నలిగిపోయి, ఆమె సంపాదించుకున్న డబ్బుని బేవార్సులాగా తను తీసుకుంటున్నాడు. ఆమె కష్టార్జితాన్ని దోచుకుంటున్నాడు. కాని తన అవసరం అభిమానాన్ని తలెత్తనివ్వలేదు. మనసుని మెత్తబడనివ్వకుండా చేసింది.

''సుశీలా! ఒక పని చేయి! నేను చంద్రయ్యకి ఇరవై రూపాయలు బాకీ వున్నాను. నీవు ఈ డబ్బుని తీసుకెళ్ళి అతనికిచ్చి, జమ రాసుకొమ్మని చెప్పు. నా ఖాతాలో ఒక టీ తాగి వెళ్ళు..'' ఉదారబుద్ధిని ప్రదర్శించేడు.

ఎధవ సచ్చినోడు 'ఇరవై రూపాయలు రాబట్టు కుంటూ, ఇరవై పైసల సింగిల్‌టీ తాగిస్తాడట! గత్యంతరంలేక, సుశీల రోడ్డుకి అవతల పక్కనున్న చంద్రయ్య గుడిసె హోటల్ దిక్కుగా అడుగులేసింది. ఆమె దగ్గర ఇరవై రూపాయలే వున్నాయి. ఓ స్టూడెంటు కుర్రాడు, ఓ గంటసేపు తనని పీల్చి పిప్పి చేసినందుకు తనకి చెల్లించిన మూల్యం అది. నిజానికి తనకి మరో ఇరవై రూపాయల అవసరముంది. తనకంటి వెలుగు, జీవిత సర్వస్వమూ అయిన చిన్నారిబాబుకి ఒంట్లో బాగా లేదు. డాక్టరు మందులు రాసిచ్చేడు. ఇప్పుడు కొంతైనా డబ్బు దొరికింది కదా అని సంతోషిస్తే గద్దలా తన్నుకుపోతున్నాడు వీడు. సుశీల చంద్రయ్య హోటల్‌ని సమీపించి వెనక్కు తిరిగి చూసింది.

పది, పదిహేను అడుగుల దూరంలో నిలబడి ఆమెని పరిశీలిస్తున్నాడు గవరాజు. అక్కడున్న మగాళ్ళంతా ఆకలిగా చూసేరు సుశీలకేసి.

''ఏం సుశీలా! ఏం పనిమీదొచ్చావు..!'' గల్లాపెట్టె దగ్గర కూచున్న చంద్రయ్య పలకరింపు.

అప్పుడు ఆ క్షణంలో చటుక్కున ఓ ఆలోచన వ చ్చిందామెకి.

''ఏంలేదు చంద్రయ్యా! అదిగో ఆ పోలీసుబాబు నిన్నొక ఇరవై రూపాయలు అప్పు అడిగి పట్టుమ్మన్నాడు...''

చంద్రయ్య అదిరిపడ్డాడు.

''నిజమా? అంతకుముందే ఇరవై రూపాయలు బాకీవున్నాడు. ముందు అది తేల్చేదాక ఏమీ ఇవ్వనని ఇందాకే దులిపేను. మర్చిపోయేడా...?'' కోపంగా అన్నాడు.

''అవునట చంద్రయ్యా! చెప్పాడు. కాని ఈ డబ్బు తన కోసం కాదట. మరి కాసేపట్లో ఇక్కడికి ఎస్.ఐగారు రాబోతున్నారట. ఈ దారెంట మంత్రిగారెళ్తున్నారంట గదా! ఆయన మెళ్ళో వేయడానికి పూలదండలు అవీ కొనాలట. అందుకోసం...'' నమ్మకం కలిగేటట్లు కల్పించి చెప్పింది సుశీల. చంద్రయ్య నమ్మేడు. తనేవచ్చి అడగొచ్చుగా.. బోడి ఫోజు... వీడూనూ..అనుకున్నాడు.

చంద్రయ్య దృష్టి దూరంగా నిలబడి ఈ వ్యవహారాన్ని కంటితో చూస్తున్న గవరాజు మీద పడింది. ఇరవై రూపాయలనోటు చేతిలోకి తీసి, పైకి పట్టుకుని గవ రాజుకి చూపించేడు, మరో చేత్తో సుశీలని చూపు తూ. దానర్థం—సుశీల చేతికి ఈ ఇరవై నోటు ఇస్తున్నాను అని!

గవరాజు అంగీకారసూచకంగా చేతిని ఊపాడు.తన దృష్టిలో ఆలోచించుకుని చంద్రయ్య సైగని మరో రకంగా అర్థం చేసుకున్నాడు గవరాజు. తన బాకీ చెల్లు చేస్తానని చెప్పింది సుశీల. ఆ డబ్బు తీసుకునే ముందు — తనకి చెప్పి, తన అనుమతి కోరుతున్నాడేమోనని గవరాజు పొరపాటుగా ఊహించుకున్నాడు.

అంతలో దూరంగా ఎస్.ఐ.గారి 'బైక్' శబ్దం విన్పించి గవరాజు హడావుడిగా 'టోపీ' సర్దుకుంటూ లాఠీ వూపుకుంటూ ముందుకు నిడిచేడు. ఆయనకు స్వాగతం పలకడానికి. తను తెలివిగలవాడు. మంచిపని చేశాడు.

సుశీల చేతిలోనుండి తనే డబ్బు తీసుకోకపోవడం మంచిదయింది. లేకుంటే ఎస్.ఐ గారికి దొరికిపోయి సస్పెండ్ చేయబడేవాడు.

తనని తాను అభినందించుకున్నాడు గవరాజు.

చేతికిమట్టి అంటకుండా వ్యవహారం పరిష్కరించడమంటే ఇదే!

కాని.. వాస్తవం..! చంద్రయ్య—సుశీలకు ఇరవైరూపాయలిచ్చాడు.

గవరాజు బాకీ తీరిపోలేదు. అది రెట్టింపై, నలభైకి పెరిగింది.

సుశీల దగ్గరున్న ఇరవై అలాగే వుండటమే కాకుండా – మరో ఇరవై చేతిలో పడ్డాయి. ఆమె సమస్య పరిష్కారమైంది. వడివడిగా మందులషాపుకేసి అడుగులేసింది.

తెలివి ఏ ఒక్కడి సొమ్మూ, సొంతమూ కాదు!

ఎర్రిటోపీకే.. టోపీవేసే చతురులు ఎందరో!! *